ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 9 మార్చి 2025





# కమనీయం... రమణీయం శ్రీలక్ష్మీ నరసింహుని కళ్యాణం

## జగదానంద ధాయకంగా కొండపై కళ్యాణ మహోత్సవం



**పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,**

**దేవాదాయ శాఖ పక్షాన పట్టు వస్త్రాలు సమర్పించిన కమిషనర్ శ్రీధర్**

**భక్తుల పక్షాన పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన అడిషనల్ కలెక్టర్, గుట్ట ఆలయ ఈవో భాస్కర్ రావు**

**మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక దూత ద్వారా పట్టు వస్త్రాల సమర్పణ**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం యాదగిరిగుట్టలో శనివారం రాత్రి కమనీయంగా... రమనీయంగా జరిగింది. ఆకాశమంత పందిరి... భూగోళమంత పెళ్లి పీటలు వేసినట్లుగా అంగరంగ వైభవంగా జగదానందదాయకంగా పాంచరాత్ర ఆగమ శాస్త్ర రీత్యా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అడిషనల్ కలెక్టర్ ఏపూరి భాస్కరరావు, అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి అమ్మవారికి లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు... ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక దూత ద్వారా పట్టు వస్త్రాలను సమర్పించారు. మాంగల్య దారుణ ఘట్టం కనుల పండువుగా నిర్వహించారు. పండితుల వేదగోష ...హాజరైన విశేష భక్తజనుల కోలాహలం నడుమ "వీక్షించ వేయి కన్నులు చాలునా" అన్నట్లు మాంగళ్య ధారణ తంతు నిర్వహించారు. చరాచర జగత్తు తనివితీరా దర్శించి మహానందంతో పులకించిపోతుండగా శ్రీ లక్ష్మీనరసింహుని దివ్య కళ్యాణం మహోత్సవాన్ని అద్వైతలు.. భక్తకోటి... దేవ కొట్టి... చరాచర జగత్తు అంతా వీక్షిస్తుండగా తిరుకళ్యాణ వేడుకలను కమనీయంగా జరిగింది. పోలీసుల భారీ బందోబస్తు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి భాస్కరరావు ముందస్తు ప్రణాళికలు ఫలించి కళ్యాణ కళ్యాణ మహోత్సవ ఘట్టం వైభవంగా ముగిసింది.

### కమనీయం... రమణీయం!!

ఓ వెన్నెల శుభరాత్రి గా పండువెన్నెలను తలపిస్తుండగా యాదగిరి కొండ లక్ష్మీనరసింహ గోవిందా... లక్ష్మీనరసింహ గోవిందా అంటూ భక్తులు చేస్తున్న జయ...జయ ద్వానాల నడుమ కళ్యాణ తంతు రమనీయంగా కమనీయంగా సాగింది. ఆకాశమంత పందిరిలో భూదేవి అంత పీఠలతో జగదానంద ధాయకంగా కళ్యాణ తంతు జరిపిన తీరు భక్తజనులను ఎంతగానో అలరించింది. ఒకవైపు వేద పండితులు, మరోవైపు దేవస్థానం అర్చకులు పోటీపడి వేదగోషను వినిపిస్తుండగా కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భాగ్యోత్సవాలుగా భావించే లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలలో అత్యంత ముఖ్యమైన కళ్యాణ తంతును వీక్షించడానికి అశేష భక్తజనం తరలివచ్చారు. గత ఎనిమిది రోజులుగా పెళ్లి కొడుకుగా పెళ్లికూతురుగా ముస్తాబు అవుతూ యాదాద్రిలో వివిధ అలంకార సేవలలో దర్శనమిస్తున్న శ్రీవారు, లక్ష్మీ అమ్మవారిని పరిణయమాడి ... ఓ ఇంటి వాడయ్యే వేళను వీక్షించడానికి యాదగిరి కొండను భక్తుల సునామీ ముంచేత్తింది. మొట్టమొదటిగా విశ్వక్సేన పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుణ్యాహవచనం జరిపిన అనంతరం ధన, కనక, వజ్ర, వైడూర్య ఆభరణాలు విశేష పట్టు వస్త్రాలతో అమ్మవారిని స్వామివారిని అలంకరించి పాంచరాత్ర ఆగమశాస్త్రశాస్త్రోక్తంగా ఆచార్యులు పెళ్లి తంతును నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన గరుడ వాహనంపై ఊరేగింపు సేవ నిర్వహించారు. సరిగ్గా రాత్రి 8.50 నిమిషాలకు స్వామివారి సేవ కళ్యాణ మండపానికి చేరుకున్నది. స్వామి, అమ్మవారి ఇరు సేవలు కళ్యాణ మండపం వరకు మాడవీధులలో తరలివస్తుండగా ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు సేవ ముందు భాగంలో నడిచారు. వేర్వేరు సేవలపై మంగళ వాయిద్యాలు.. సన్నాయి మేళాలు... బ్యాండ్ మేళాలు... కోలాటం.. నృత్యాలు... మార్మోగుతుండగా విధ్యుత్ కాంతులు స్పెషల్ ఎఫెక్ట్ గా యాదాద్రి కొండను దేదీప్యమనంగా వెలుగులేనుతుండగా సేవలో కల్యాణ మండపాన్ని చేరుకున్నారు.

### తులా లగ్నంలో...

తులా లగ్నంలో శ్రీ స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవం జరిగింది. కళ్యాణం అనగా వేరు..వేరు రెండు తత్వములు ఒకటి అగుట. ఇరువురి మాటలు, ఇరువురి నడవడికలు, ఇరువురి భావనలు ఏకత్రితమై జగతికి ఆనందాన్ని పంచడం అని అర్థం. శ్రీవారిని కొలుస్తుండగా భక్తి పూర్వకంగా వేద పండితులు వేద గోషలో కార్యక్రమాన్ని జరిపారు. వేద పండితుల మంత్రోచ్చారణలు... నాదస్వరం... భక్తి నినాదాలు మధ్య పరిణయోత్సవ వేడుక వైభవంగా సాగిపోయింది. ప్రధాన అర్చకులు నల్లబిగల లక్ష్మీ నరసింహ చార్యులు చేసిన వ్యాఖ్యానం భక్తులను అలరించింది మరో ప్రధాన అర్చకులు కాందూరు వెంకటాచార్య ఉప ప్రధానార్చకులు బట్టర్ సురేంద్ర చార్యులు కే మాధవాచార్యులు ముఖ్య అర్చకులు మంగళగిరి నరసింహమూర్తి యాగ్నికులు కిరణాచార్యులు వేద పండితులు కొత్తూరు శ్రీనివాస్ శర్మ కే వేణుగోపాలచార్యులు తదితరుల ఆధ్వర్యంలోని అర్చక వైదిక కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. కళ్యాణ అనంతరం అర్చకులు అతిధులకు స్వామివారి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు.

### కళ్యాణ తంతు జరిగిందిలా..

- కళ్యాణ మండపానికి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అమ్మవారల సేవలు 8.50 కి చేరుకున్నాయి.
- శనివారం రాత్రి 7:57 గంటలకు కళ్యాణ దంతును ప్రారంభించారు.
- 9 గంటల 15 నిమిషాలకు విశ్వక్సేనుడిని ఆరాధిస్తూ కార్యక్రమాన్ని జరిపారు.
- 9 25 కు శ్రీ సుదర్శనుడి నీ ఆహ్వానిస్తూ పూజలు నిర్వహించారు.
- 9 59 కి రక్షాబంధన కార్యక్రమాన్ని జరిపారు.
- 10.03 గంటలకు యజ్ఞోపవీత దారణ జరిపారు.
- 10.04 కు సువర్ణ యజ్ఞోపవీత ధారణ జరిపారు.
- 10.17 కు కన్యాదాన కార్యక్రమం జరిగింది.
- 10.22 కు పట్టువస్త్రాల సమర్పణ.
- 10.39 మహా సంకల్పం
- 10.43 జీలకర్ర బెల్లం సమర్పణ
- 10.48. మహాలక్ష్మి అమ్మవారికి, గోదా అమ్మవారికి మాంగల్య ధారణ
- 10.49... ముత్యాల తలంబ్రాలు అమ్మవారికి స్వామివారికి...
- 10.52. స్వామివారికి అమ్మవారికి హారతి.
- 10.55 నుంచి వేద పండితుల వేద పఠనం...















